रजिस्ट्री सं. डी - २२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

[Price : Rs. : 40.00 Paise
మూల్యము : రూ. 40.00 పైసలు

सत्यमेव जयते

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं. १ | नई दिल्ली | सोमवार | २३ आगस्ठ , २००४ | ७ निजा स्रावण | खंण्ड १३ |
| No. 1 | New Delhi | Monday | 23rd August, 2004 | 7 Nija Sravan | Vol. 13 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 23 ఆగష్టు 2004 | 7 నిజ శ్రావణం | సంపుటము 13 |

## MINISTRY OF LAW AND JUSTICE

## LEGISLATIVE DEPARTMENT

**New Delhi, 26th August, 2002 / 3rd Sravana 1924 Saka**

**New Delhi, 1st April, 2003 / 30th Phalguna 1925 Saka**

The Translations in Telugu of the following namely :-

(1) The Provisions of the Panchayats (Extension to the Scheduled Areas) Act, 1996 (Act 40 of 1996); (2) The Powers of Attorney Act, 1882 (Act 7 of 1882); (3) The working Journalists (Fixation of Rates of Wages) Act, 1958 (Act 29 of 1958); (4) The Industrial Employment (Standing Orders) Act, 1946 (Act 20 of 1946); (5) The Seeds Act, 1966 (Act 54 of 1966) and (6) The Wild Birds and Animals Protection Act, 1912 (Act 8 of 1912) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ
## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా :-

(1) పంచాయతీల నిబంధనల (అనుసూచిత ప్రాంతములకు విస్తరణ) చట్టము, 1996 (1996 లోని 40 వ చట్టము); (2) ముఖ్తార్‌నామా చట్టము, 1882 (1882 లోని 7వ చట్టము); (3) వర్కింగు జర్నలిస్టుల (వేతన రేట్ల నియతీకరణ) చట్టము, 1958 (1958 లోని 29వ చట్టము); (4) పారిశ్రామిక ఉద్యోగ (స్థాయీ ఉత్తరువుల) చట్టము, 1946 (1946 లోని 20వ చట్టము); (5) విత్తనముల చట్టము, 1966 (1966 లోని 54వ చట్టము) మరియు (6) వన్య పక్షులు మరియు జంతువుల సంరక్షణ చట్టము, 1912 (1912 లోని 8వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందు మూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50 వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు, భావించవలెను.

# విత్తనముల చట్టము, 1966
## (1966లో 54వ చట్టము)

(29 డిసెంబరు, 1966)

కొన్ని విత్తనముల విక్రయమునకై వాటి నాణ్యతను క్రమబద్ధము చేయుటకు, మరియు దానికి సంబంధించిన విషయములను గూర్చి నిబంధనలు చేయుటకైన చట్టము

భారత గణరాజ్యము యొక్క పదిహేడవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:—

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును విత్తనముల చట్టము, 1966 అని పేర్కొన వచ్చును.

(2) ఇది భారతదేశమంతటికిని విస్తరించును.

(3) ఇది, కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీ నుండి అమలులోనికి వచ్చును. ఈ చట్టము యొక్క వేరువేరు నిబంధనలకు మరియు వేరువేరు రాజ్యములకు లేక వాటి యొక్క వేరువేరు ప్రాంతములకు వేరువేరు తేదీలను నియతము చేయవచ్చును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో, సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,—

(1) "వ్యవసాయము" అను పదపరిధిలో తోటల పెంపకము చేరి యుండును;

(2) "కేంద్ర విత్తన ప్రయోగశాల" అనగా 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద స్థాపించబడిన లేక అ విధముగా ప్రఖ్యాపించబడిన కేంద్ర విత్తన ప్రయోగశాల అని అర్థము;

(3) "ధ్రువీకరణ ఏజెన్సీ" అనగా 8వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన లేక 18వ పరిచ్ఛేదము క్రింద గుర్తింపు పొందిన ధ్రువీకరణ ఏజెన్సీ అని అర్థము;

(4) "కమిటీ" అనగా 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏర్పాటు చేయబడిన కేంద్ర విత్తన కమిటీ అని అర్థము;

(5) "పాత్ర" అనగా ఏదేని పదార్థము లేక వస్తువు ఎందులో ఉంచబడినదో లేక ఎందులో ప్యాక్ చేయబడినదో, అ పెట్టె, సీసా, డబ్బీ, టిన్ను, పీపా, కేసు, పేటిక, గోనెసంచి, సంచి, తొడుగు లేక ఇతర వస్తువు అని అర్థము;

(6) "ఎగుమతి" అనగా భారతదేశము నుండి భారతదేశము వెలుపలి ప్రదేశమునకు తీసికొనిపోవుట అని అర్థము;

(7) "దిగుమతి" అనగా భారతదేశము వెలుపలి ప్రదేశము నుండి భారతదేశములోనికి తేసికొనివచ్చుట అని అర్థము;

(8) "రకము" అనగా ఒకటి లేక అంతకెక్కువ సంబంధము గల పంట మొక్కలకు చెందిన జాతులు లేక ఉప-జాతులు విడివిడిగా గాని, లేక కలిపిగాని, క్యాబేజి, మొక్కజొన్న, వరి మరియు గోధుమ వంటి ఒకే సాధారణ పేరుతో పేర్కొన బడునవి అని అర్థము;

(9) ఏదేని విత్తనమునకు సంబంధించి, "అధిసూచిత రకము లేక రకములోనివి" అనగా 5వ పరిచ్ఛేదము క్రింద అధిసూచించిన ఏదేని రకము లేక రకములోనివి అని అర్థము;

(10) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా విహితపరచిన అని అర్థము;

(11) "విత్తనము" అనగా విత్తుటకు లేక నాటుటకు ఉపయోగించెడి ఈ క్రింది విత్తనముల తరగతిలో ఏ తరగత్తైనను అని అర్థము, అవేవనగా:-

(i) ఆహారపు పంటల విత్తనములు - ఇందు వంటనూనెల విత్తనములు మరియు పండ్లు, కూరగాయల విత్తనములు చేరి యుండును;

(ii) ప్రత్తి విత్తనములు;

(iii) పశుగ్రాస విత్తనములు;

మరియు, ఇందు ఆహారపు పంటలు లేక పశుగ్రాసమునకు చెందిన మొలకలు, దుంపలు, కాడలు, కాండములు, వేర్లు, కొమ్మలు, అన్ని రకములైన అంటుమొక్కలు మరియు మొక్కలవలె వ్యాప్తిచెందు ఇతర పదార్థములు చేరి యుండును;

(iv) జనుము విత్తనములు.

(12) "విత్తనముల విశ్లేషకుడు" అనగా 12వ పరిచ్ఛేదము క్రింద నియమింపబడిన విత్తనముల విశ్లేషకుడు అని అర్థము;

(13) "విత్తనముల ఇన్‌స్పెక్టరు" అనగా 13వ పరిచ్ఛేదము క్రింద నియమింపబడిన విత్తనముల ఇన్‌స్పెక్టరు అని అర్థము;

(14) "రాజ్య ప్రభుత్వము" అనగా సంఘ రాజ్యక్షేత్రమునకు సంబంధించి, దాని పాలకుడు అని అర్థము;

(15) "రాజ్య విత్తనముల ప్రయోగశాల" అనగా ఏదేని రాజ్యమునకు సంబంధించి 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ఆ రాజ్యము కొరకు అట్టి విధముగా స్థాపించబడిన లేక ప్రఖ్యానించబడిన రాజ్య విత్తనముల ప్రయోగశాల అని అర్థము;

(16) "రకములోనివి" అనగా పెరుగుదలను, దిగుబడిని, మొక్కను, పండును, విత్తనమును లేక ఇతర స్వభావమునుబట్టి రకము యొక్క (ఉప-విభాగము) సబ్-డివిజనుగా గుర్తింపదగునది అని అర్థము.

3. (1) కేంద్ర ప్రభుత్వము, ఈ చట్టము ప్రారంభమైన పిదప, కేంద్ర విత్తన శక్యమైనంత త్వరలో, ఈ చట్టమును వర్తింపజేయుటలో, ఉత్పన్నమగు విషయములపై, కమిటీ కేంద్ర ప్రభుత్వమునకు మరియు రాజ్య ప్రభుత్వములకు సలహానిచ్చుటకు మరియు ఈ చట్టము ద్వారా లేక ఈ చట్టము క్రింద దానికి ఒసగబడిన ఇతర కృత్యములను నెరవేర్చుటకు కేంద్ర విత్తన కమిటీ అను కమిటీని ఏర్పాటు చేయవలెను.

(2) కమిటీ ఈ క్రింది సభ్యులతో కూడియుండవలెను, ఏవరనగా:-

(i) ఛైర్మను, ఇతనిని కేంద్ర ప్రభుత్వము నామనిర్దేశము చేయవలెను;

(ii) ప్రభుత్వము సబబని భావించునట్టి హితములకు ప్రాతినిధ్యము వహించుటకు కేంద్ర ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడిన ఎనిమిది మంది వ్యక్తులు. వీరిలో ఇద్దరికంటె తక్కువకాని వ్యక్తులు విత్తనములను పండించేవారి ప్రతినిధులైయుండవలెను;

(iii) ఒక్కొక్క రాజ్యము నుండి ఆ రాజ్యప్రభుత్వము నామనిర్దేశము చేయునట్టి ఒక్కొక్క వ్యక్తి.

(3) కమిటీ సభ్యులకు రాజీనామా వలన గాని, మరణము వలన గాని, అన్యథా గాని వారి స్థానములు ఖాళీ అయిననే తప్ప, రెండు సంవత్సరముల వరకు పదవియందుండుటకు హక్కు ఉండును. మరియు వారు తిరిగి నామనిర్దేశము చేయబడుటకు అర్హులైయుందురు.

(4) కేంద్ర ప్రభుత్వము యొక్క పూర్వామోదమునకు లోబడి, కమిటీ, కోరమును నియతము చేయుటకును, తన ప్రక్రియను క్రమబద్ధపరచుటకును, తన కార్యకలాపములన్నింటిని జరుపుకొనుటకును ఉప-విధులు చేయవచ్చును.

(5) కమిటీ ఉపకమిటీకి లేక ఉపకమిటీలకు తాను ప్రత్యాయోజనము చేయునట్టి కృత్యములను నిర్వర్తించు నిమిత్తము, తాను సబబని భావించు విధముగా పూర్తిగా కమిటీ సభ్యులతో గాని, లేక పూర్తిగా ఇతర వ్యక్తులతో గాని లేక కొంత మంది కమిటీ సభ్యులు, కొంత మంది ఇతర సభ్యులతో కూడియుండునట్టి ఒకటి లేక అంతకంటె ఎక్కువ ఉప-కమిటీలను నియమించవచ్చును.

(6) కమిటీలోగాని, దాని ఏదేని ఉపకమిటీలోగాని ఏదేని ఖాళీ ఉన్నప్పటికిని, తన కృత్యములను నిర్వర్తించవచ్చును.

(7) కేంద్ర ప్రభుత్వము ఒక వ్యక్తిని కార్యదర్శిగా నియమించవలెను. మరియు కేంద్ర ప్రభుత్వము, తాను అవశ్యకమని తలచునట్టి గుమాస్తాలను ఇతర సిబ్బందిని కమిటీకి ఏర్పాటు చేయవలెను.

కేంద్ర విత్తన ప్రయోగశాల మరియు రాజ్య విత్తన ప్రయోగ శాల.

4. (1) కేంద్ర ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా కేంద్ర విత్తన ప్రయోగశాలను స్థాపించవచ్చును లేక ఈ చట్టము క్రింద లేక ఈ చట్టము ద్వారా కేంద్ర విత్తనముల ప్రయోగశాలకు అప్పగించబడిన కృత్యములను నిర్వర్తించుటకై ఏదేని విత్తన ప్రయోగశాలను కేంద్ర విత్తన ప్రయోగశాలగా ప్రఖ్యానించవచ్చును.

(2) రాజ్యప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, ఒకటి లేక అంతకంటె ఎక్కువ రాజ్య విత్తన ప్రయోగశాలలను స్థాపించవచ్చును, లేక ఈ చట్టము క్రింద విహితపరచిన రీతిలో విత్తనముల విశ్లేషకులచే ఏదేని అధిసూచిత రకపు లేక రకములోని విత్తనముల విశ్లేషణ కొనసాగుచున్న ఏదేని విత్తన ప్రయోగ శాలను రాజ్య విత్తన ప్రయోగశాలగా ప్రఖ్యానించవచ్చును.

విత్తనముల రకములను లేక రకములలోని వాటిని అధిసూచించుటకు అధికారము.

5. కేంద్ర ప్రభుత్వము, కమిటీతో సంప్రదించిన మీదట, వ్యవసాయ ప్రయోజనముల కొరకు విక్రయించబడు ఏదేని రకపు లేక రకములోని విత్తనముల నాణ్యతను క్రమబద్ధము చేయుట అవశ్యకము లేక ఉపయుక్తము అని అభిప్రాయ పడినచో, రాజపత్రములో అధిసూచన ద్వారా, ఈ చట్టము యొక్క ప్రయోజనముల నిమిత్తము అట్టి రకమును లేక రకములోని వాటిని అధిసూచిత రకము లేక రకము లోనివిగా ప్రఖ్యానించవచ్చును, మరియు వేరువేరు రాజ్యములకు లేక వాటి యొక్క వేరువేరు ప్రాంతములకు వేరువేరు రకములను లేక రకములలోని వాటిని అధిసూచించ వచ్చును.

మొలకెత్తుట, మరియు శుద్ధత మొదలగు వాటి కనీస పరిమితులను నిర్దిష్టపరచుటకు అధికారము.

6. కేంద్ర ప్రభుత్వము కమిటీతో సంప్రదించిన మీదట మరియు రాజపత్రములో అధిసూచన ద్వారా—

(ఎ) ఏదేని అధిసూచిత రకము లేక రకములోని ఏదేని విత్తనమునకు సంబంధించి మొలకెత్తుట మరియు శుద్ధతల యొక్క కనిష్ట పరిమితులను;

(బి) అట్టి విత్తనము ఖండము (ఎ) క్రింద నిర్దిష్టపరచినట్లుగా మొలకెత్తుట మరియు శుద్ధతల యొక్క కనీస పరిమితులకు అనుగుణముగా ఉన్నట్లు సూచించుటకై గుర్తును లేక లేబిలును మరియు అట్టి గుర్తు లేక లేబిలులో ఉండవలసినట్టి వివరములను—

నిర్దిష్టపరచవచ్చును.

అధిసూచిత రకము లేక రకములోని విత్తనముల విక్రయమును క్రమబద్ధము చేయుట.

7. ఏ వ్యక్తియైనను, తాను స్వయముగా గాని తన తరఫున ఎవరేని ఇతర వ్యక్తి ద్వారా గాని, ఏదేని అధిసూచిత రకము లేక రకములోని ఏదేని విత్తనములను,—

(ఎ) అట్టి విత్తనము అట్టి రకపుదని లేక రకములోనిదని గుర్తింపబడిననే తప్ప;

(బి) అట్టి విత్తనము 6వ పరిచ్ఛేదపు ఖండము (ఎ) క్రింద నిర్దిష్ట పరచినట్లుగా మొలకెత్తుట మరియు శుద్ధతల యొక్క కనీస పరిమితులకు అనుగుణముగా ఉన్ననే తప్ప;

(సి) 6వ పరిచ్ఛేదపు ఖండము (బి) క్రింద నిర్దిష్టపరచినట్లుగా, అట్టి విత్తనములు కలిగియున్న పాత్రపై విహితరీతిలో వాటికి సంబంధించిన సరియైన వివరములు కలిగియున్న గుర్తు లేక లేబులు ఉన్ననే తప్ప; మరియు

(డి) విహితపరచబడునట్టి ఇతర అపేక్షితములను అతడు పాటించిననే తప్ప—

విక్రయించు, విక్రయమునకై ఉంచు, విక్రయించ జూపు, వస్తుమార్పిడి లేక ఇతర విధముగా సరఫరా చేయు వర్తకమును చేయరాదు.

8. రాజ్యప్రభుత్వము, లేక రాజ్యప్రభుత్వముతో సంప్రదించిన మీదట కేంద్ర ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, ఈ చట్టము ద్వారా లేక ఈ చట్టము క్రింద ధ్రువీకరణ ఏజెన్సీకి అప్పగించిన కృత్యములను నెరవేర్చుటకై ఆ రాజ్యము కొరకు ఒక ధ్రువీకరణ ఏజెన్సీని స్థాపించవచ్చును. ధ్రువీకరణ ఏజెన్సీ.

8-ఏ. (1) కేంద్ర ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా ధ్రువీకరణకు సంబంధించిన అన్ని విషయములపై కేంద్ర ప్రభుత్వమునకు మరియు రాజ్యప్రభుత్వములకు సలహానిచ్చుటకు మరియు 8వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన ఏజెన్సీల పనితీరును సమన్వయపరచుటకు (ఇందు ఇటు పిమ్మట బోర్డుగా పేర్కొనబడు) కేంద్ర విత్తన ధ్రువీకరణ బోర్డును స్థాపించవలెను. కేంద్ర విత్తన ధ్రువీకరణ బోర్డు.

(2) బోర్డు ఈ క్రింది సభ్యులతో కూడియుండవలెను, వారెవరనగా,—

(i) ఛైర్మను, ఇతనిని కేంద్ర ప్రభుత్వము నామనిర్దేశము చేయవలెను;

(ii) వ్యవసాయ డైరెక్టర్లుగా రాజ్య ప్రభుత్వములచే నియమించబడిన వ్యక్తుల నుండి కేంద్ర ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడిన సభ్యులు నలుగురు;

(iii) వ్యవసాయ విశ్వవిద్యాలయములచే పరిశోధనా డైరెక్టర్లుగా నియమించబడిన వ్యక్తుల నుండి కేంద్ర ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడిన సభ్యులు ముగ్గురు;

(iv) ప్రభుత్వము సబబని భావించునట్టి హితములకు ప్రాతినిధ్యము వహించుటకు కేంద్ర ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడిన వ్యక్తులు పదముగ్గురు, వీరిలో నలుగురు కంటె తక్కువకాని వ్యక్తులు విత్తనముల ఉత్పత్తిదార్ల లేక వర్తకందార్ల ప్రతినిధులైయుండవలెను.

(3) బోర్డు సభ్యుడికి, రాజీనామా వలన గాని అన్యథా గాని అతని స్థానము ఖాళీ అయిననే తప్ప, నామనిర్దేశము చేయబడిన తేదీ నుండి రెండు సంవత్సరముల వరకు పదవియందుండుటకు హక్కు ఉండును:

అయితే, ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ii) లేక ఖండము (iii) క్రింద నామనిర్దేశము చేయబడిన వ్యక్తి, ఏ నియామకము మూలముగా నామనిర్దేశము చేయబడినాడో, ఆ నియామకమునందున్నంతవరకు, పదవి యందుండును.

ఇతర కమిటీలు.

8-బీ. బోర్డు, తాను సబబని భావించునట్టి షరతులకు లోబడి, ప్రణాళికా యోజనము చేయునట్టి అధికారములను వినియోగించుటకు మరియు అట్టి కర్తవ్యములను నిర్వర్తించుట కొరకు, తాను సబబని భావించునట్టి విధముగా పూర్తిగా బోర్డు సభ్యులతోగాని లేక పూర్తిగా ఇతర వ్యక్తులతోగాని లేక కొంత మంది బోర్డు సభ్యులు, కొంతమంది ఇతర వ్యక్తులతో కూడియుండు కమిటీలను బోర్డు సబబని భావించునన్నింటిని నియమించవచ్చును.

ఖాళీ వలన బోర్డు లేక కమిటీ యొక్క ప్రొసీడింగులు శాసనమాన్యత కోల్పోవకుండుట.

8-సీ. బోర్డు లేక దాని ఏదేని కమిటీ యొక్క ఏ ప్రొసీడింగు గాని, కేవలము అందులో ఏదేని ఖాళీ ఉన్నదను కారణము వలన లేక దాని ఏర్పాటులో ఏదేని లోపము ఉన్నదను కారణము వలన శాసనమాన్యతలేనిది కారాదు.

బోర్డు ప్రక్రియ.

8-డీ. కేంద్ర ప్రభుత్వము యొక్క పూర్వామోదమునకు లోబడి, బోర్డు తన ప్రక్రియను, దాని ఏదేని కమిటీ యొక్క ప్రక్రియను క్రమబద్ధపరచుటకును తన కార్యకలాపములన్నింటిని లేక అట్టి కమిటీ యొక్క కార్యకలాపములన్నింటిని జరుపుకొనుటకును ఉపవిధులు చేయవచ్చును.

కార్యదర్శి మరియు ఇతర అధికారులు.

8-ఈ. కేంద్ర ప్రభుత్వము,-

(i) ఒక వ్యక్తిని బోర్డు కార్యదర్శిగా నియమించవలెను: మరియు

(ii) కేంద్ర ప్రభుత్వము తాను ఆవశ్యకమని తలచునట్టి సాంకేతిక మరియు ఇతర సిబ్బందిని బోర్డుకు ఏర్పాటు చేయవలెను.

ధ్రువీకరణ ఏజెన్సీ ధ్రువ పత్రమును మంజూరు చేయుట.

9. (1) ఏదేని అధిసూచిత రకము లేక రకములోని ఏదేని విత్తనమును విక్రయించు, విక్రయమునకై ఉంచు, విక్రయింపజూపు, వస్తు మార్పిడి లేక ఇతర విధముగా సరఫరా చేయు ఏ వ్యక్తియైనను, ధ్రువీకరణ ఏజెన్సీ ద్వారా అట్టి విత్తనమును ధ్రువీకరించుకొనదలచినచో, అందు కొరకు ధ్రువపత్రమును మంజూరు చేయుటకై ధ్రువీకరణ ఏజెన్సీకి దరఖాస్తు చేసుకొనవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రతి దరఖాస్తును విహితపరచినట్టి ప్రరూపములో చేయవలెను మరియు అట్టి వివరములను కలిగియుండవలెను మరియు అట్టి ఫీజును జతపరచవలెను.

(3) ధ్రువపత్రము మంజూరునకై ఏదేని అట్టి దరఖాస్తు అందిన మీదట, మరియు ఆ ధ్రువీకరణ ఏజెన్సీ తాను సబబని తలచునట్టి పరిశీలన జరిపిన మీదట, దరఖాస్తుకు సంబంధించిన విత్తనము విహిత ప్రమాణములకు అనుగుణముగా నున్నదని తాను తృప్తిచెందిన మీదట, విహితపరచబడినట్టి ప్రరూపములోను అట్టి షరతులపైనను ధ్రువపత్రమును మంజూరు చేయవచ్చును:

అయితే, అట్టి ప్రమాణములు ఆ విత్తనము కొరకు 6వ పరిచ్ఛేదము యొక్క ఖండము (ఎ) క్రింద, నిర్దిష్టపరచినటువంటి మొలకెత్తుట మరియు శుద్ధత యొక్క కనీస ప్రమాణములకు తక్కువగా ఉండరాదు.

10. ధ్రువీకరణ ఏజెన్సీ, ఈ విషయమై దానికి చేసిన నిర్దేశముపై గాని లేక ఇతర విధముగా గాని,- ధ్రువపత్రము యొక్క ఉపసంహరణ.

(ఎ) 9వ పరిచ్ఛేదము క్రింద అది మంజూరుచేసిన ధ్రువపత్రము, అవశ్యకమైన సంగతి గురించి అసత్యకథనము ద్వారా పొందినదని; లేక

(బి) ధ్రువపత్రమును కలిగియున్న వ్యక్తి, యుక్తమైన కారణము లేకుండా, ధ్రువపత్రము ఏ షరతులకు లోబడి మంజూరు చేయబడినదో, ఆ షరతులను పాటించలేదని లేక ఈ చట్టము యొక్క లేక దాని క్రింద చేసిన నియమముల యొక్క ఏవేని నిబంధనలను ఉల్లంఘించినాడని-

అభిప్రాయపడినచో, అప్పుడు, ఆ ధ్రువపత్రమును కలిగియున్న వ్యక్తి ఈ చట్టము క్రింద పాత్రుడగు ఏదేని ఇతర శాస్తికి భంగము కలుగకుండా ధ్రువీకరణ ఏజెన్సీ, ఆ సర్టిఫికెట్టును కలిగియున్న వ్యక్తికి కారణమును తెలుపుకొనుటకు అవకాశమిచ్చిన మీదట, ఆ ధ్రువపత్రమును ఉపసంహరించవచ్చును.

11. (1) 9వ పరిచ్ఛేదము లేక 10వ పరిచ్ఛేదము క్రింది ధ్రువీకరణ ఏజెన్సీ యొక్క నిర్ణయము వలన వ్యథితుడైన ఏ వ్యక్తియైనను, నిర్ణయమును అతనికి సంసూచించిన తేదీ నుండి ముప్పది దినముల లోపల మరియు విహితపరచినట్టి ఫీజును చెల్లించిన మీదట, ఈ విషయమై రాజ్య ప్రభుత్వము నిర్దిష్టపరచినట్టి ప్రాధికారికి అప్పీలు చేసికొనవచ్చును: అప్పీలు.

అయితే, అప్పీలుదారు గడువులోపల అప్పీలు చేయుట నుండి నిరోధించబడినాడనుటకు తగిన కారణమున్నదని అప్పీలు ప్రాధికారి అభిప్రాయపడినచో, సదరు ముప్పది దినముల కాలావధి ముగిసిన మీదట ఆ అప్పీలును గ్రహించవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అప్పీలు అందిన మీదట, అప్పీలు ప్రాధికారి అప్పీలుదారుకు విన్నవించుకొనుటకు అవకాశమిచ్చిన పిమ్మట వీలైనంత త్వరగా దానిని పరిష్కరించవలెను.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద అప్పీలు ప్రాధికారి యొక్క ప్రతి ఉత్తరువు అంతిమమైనదై ఉండును.

12. రాజ్య ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, విహితపరచినట్టి అర్హతలు కలిగియుండి యోగ్యులని తాము తలచునట్టి వ్యక్తులను విత్తన విశ్లేషకులుగా నియమించవచ్చును, మరియు వారు అధికారితను వినియోగించవలసినట్టి ప్రాంతములను నిర్వచించవచ్చును. విత్తన విశ్లేషకులు.

13. (1) రాజ్యప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, విహిత పరచినట్టి అర్హతలు కలిగియుండి యోగ్యులని, తాము తలచునట్టి వ్యక్తులను విత్తనముల ఇన్‌స్పెక్టర్లు.

విత్తనముల ఇన్‌స్పెక్టర్లుగా నియమించవచ్చును, మరియు వారు అధికారితను వినియోగించవలసినట్టి ప్రాంతములను నిర్వచించవచ్చును.

1860లో 45. (2) ప్రతియొక విత్తనముల ఇన్‌స్పెక్టరు భారత శిక్షాస్మృతి యొక్క 21వ పరిచ్ఛేద భావములో పబ్లికు సేవకుడుగా భావింపబడి, రాజ్యప్రభుత్వము ఈ విషయమున నిర్దిష్టపరచునట్టి ప్రాధికారికి అధికారరీత్యా అధీనస్థుడైయుండును.

విత్తనముల ఇన్‌స్పెక్టరు యొక్క అధికారములు.

14. (1) విత్తనముల ఇన్‌స్పెక్టరు,-

(ఎ) ఏదేని అధిసూచిత రకము లేక రకములోని ఏదేని విత్తనము యొక్క నమూనాలను,-

(i) అట్టి విత్తనములను విక్రయించు ఏ వ్యక్తి నుండియైనను; లేక

(ii) అట్టి విత్తనమును కొనుగోలుదారుకుగాని, గ్రాహకునకుగాని రవాణాచేయు, అందజేయు, లేక అందజేయుటకు సిద్ధపడు చున్న ఏ వ్యక్తి నుండియైనను; లేక

(iii) అట్టి విత్తనమును ఆ కొనుగోలుదారుకుగాని, గ్రాహకునకుగాని అందజేసిన తరువాత అతని నుండి యైనను తీసుకొనవచ్చును;

(బి) ఆ నమూనా తీసికొనబడిన ప్రాంతపు విత్తన విశ్లేషకునికి అట్టి నమూనాను విశ్లేషణము కొరకు పంపవచ్చును;

(సి) ఈ చట్టము క్రింద అపరాధము జరిగినదని లేక జరుగుచున్నదని విశ్వసించుటకు అతనికి కారణమున్న ఏ స్థలమునందైనను, అతడు అవశ్యకమని తలచునట్టి సహాయకులతో, యుక్తమైన అన్ని వేళలందును ప్రవేశించి సోధా చేయవచ్చును, మరియు ఏ విత్తనమునకు సంబంధించి అపరాధము జరిగినదో, లేక జరుగుచున్నదో ఆ విత్తనమును స్వాధీనమునందు కలిగియున్న వ్యక్తిని, ఆ విత్తనము యొక్క నిల్వను ముప్పది దినములు మించని నిర్దిష్ట కాలావధి వరకు విక్రయించరాదని వ్రాతమూలకముగా ఉత్తరువు చేయవచ్చును, లేక ఆరోపించబడిన అపరాధము ఆ విత్తనమును కలిగియున్న వ్యక్తిచే ఆ లోపము తొలగించగలిగినదైననే తప్ప, అట్టి విత్తనము యొక్క నిల్వను అభిగ్రహించవచ్చును;

(డి) ఖండము (సి)లో పేర్కొన్న ఏదేని స్థలములో కనుగొన్న ఏదేని రికార్డును, రిజిస్టరును, దస్తావేజును లేక ఏదేని ఇతర ముఖ్యమైన వస్తువును పరీక్షించవచ్చును, మరియు అది ఈ చట్టము క్రింద శిక్షింపదగు అపరాధము జరిగినదనుటను గూర్చి సాక్ష్యము నీయగలదని అతడు విశ్వసించుటకు కారణ మున్నచో, దానిని అభిగ్రహించవచ్చును; మరియు

(ఇ) ఈ చట్టము లేక దాని క్రింద చేసిన ఏదేని నియమమును అమలు పరచు నిమిత్తము అవశ్యకమగునట్టి ఇతర అధికారములను వినియోగించవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఎ) క్రింద ఏదేని అధిసూచిత రకపు లేక రకములోని విత్తనము యొక్క ఏదేని నమూనాను తీసుకొనిన యెడల, అట్టి విత్తనమును సాధారణముగా ప్రజలకు ఏ ధరకు విక్రయించబడుచున్నదో ఆ ధరకు దాని ఖరీదును లెక్కకట్టి అది ఎవరి నుండి తీసుకొనబడినదో ఆ వ్యక్తికి అతడు కోరినచో చెల్లించవలెను.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద ఒసగిన అధికారములో, ఏదేని అధిసూచిత రకపు లేక రకములోని ఏదేని విత్తనము ఉన్న ఏదేని పాత్రను పగులగొట్టి తెరచు అధికారము లేక అట్టి ఏదేని విత్తనములను విక్రయమునకై ఉంచిన ఏదేని ఆవరణ యొక్క తలుపునైనను పగులగొట్టి తెరచు అధికారము చేరియుండును:

అయితే, తలుపును పగులగొట్టి తెరచునట్టి అధికారమును, సొంతదారు గాని, ఆవరణను తన అధీనమునందుంచుకొన్న ఎవరేని ఇతర వ్యక్తి గాని అచట హాజరునందున్నచో, తలుపును తెరవవలెనని ఆదేశించిన మీదట అతడు అట్లు చేయుటకు నిరాకరించిన మీదట మాత్రమే వినియోగించవలెను.

(4) విత్తనముల ఇన్‌స్పెక్టరు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఎ) క్రింద ఏదేని వస్తువు తీసుకొనినయెడల, అతడు, అట్టి వస్తువు తీసుకొనునప్పుడు వీలైనంతవరకు ఇద్దరికి తక్కువ కాకుండ వ్యక్తులను హాజరు కావలసినదిగ పిలిచి, నిర్ణీతపరచిన ప్రరూపములోను అట్టి రీతిగాను తయారుచేయబడిన జాబితాపై వారి సంతకములను తీసుకొనవలెను.

(5) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898 (1898లోని 5) యొక్క నిబంధనలు వీలైనంతమేరకు సదరు స్మృతి యొక్క 98వ పరిచ్ఛేదము క్రింద జారీచేయబడిన వారంటు ప్రాధికారము క్రింద జరిపిన ఏదేని సోదాకు లేక అభిగ్రహణకు అవి వర్తించునట్లుగనే, ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని సోదాకు లేక అభిగ్రహణమునకు వర్తించును.

15. (1) విత్తనముల ఇన్‌స్పెక్టరు విశ్లేషణ కొరకు ఏదేని అధిసూచిత రకపు లేక రకములోని ఏదేని విత్తనము యొక్క నమూనాను తీసుకొనదలచినప్పుడెప్పుడైనను, అతడు,- విత్తనముల ఇన్‌స్పెక్టరు అనుసరించవలసిన పద్ధతి.

(ఎ) ఎవరి నుండి అతడు నమూనాను తీసుకొనదలచినాడో ఆ వ్యక్తికి అట్టి ఉద్దేశమును గురించి అప్పటికప్పుడే వ్రాతమూలకమైన నోటీసు నీయవలెను;

(బి) ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా నిబంధనలు చేయబడిన ప్రత్యేక సందర్భములలో తప్ప, మూడు ప్రతినిధి నమూనాలను విహిత పరచిన రీతిలో తీసికొని ప్రతి నమూనాను దాని స్వభావమునుబట్టి అనువైన రీతిలో గుర్తుపెట్టి సీలువేసి బిగించి కట్టవలెను.

(2) విత్తనముల ఇన్‌స్పెక్టరు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏదేని అధిసూచిత రకపు లేక రకములోని ఏదేని విత్తనము యొక్క నమూనాలను తీసుకొన్నప్పుడు అతడు-

(ఎ) ఒక నమూనాను అది ఎవరి నుండి తీసుకొనబడినదో ఆ వ్యక్తికి అందజేయవలెను;

(బి) మరొక నమూనాను విశ్లేషణ కొరకు అట్టి నమూనాను తీసుకొన్న ప్రాంతము యొక్క విత్తన విశ్లేషకునకు విహితపరచిన రీతిలో పంపవలెను; మరియు

(సి) మిగిలిన నమూనాను ఏవేని శాసనిక చర్యలు తీసికొనిన సందర్భములో దాఖలు చేయుటకు, లేక సందర్భానుసారముగా, 16వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద కేంద్ర విత్తనముల ప్రయోగశాలచే విశ్లేషణ కొరకు విహితపరచిన రీతిలో ఉంచుకొనవలెను.

(3) ఎవరి నుండి నమూనాలు తీసికొనబడినవో ఆ వ్యక్తి నమూనా నొకదానిని తీసికొనుటకు నిరాకరించినచో, విత్తనముల ఇన్స్పెక్టరు అట్టి నిరాకరణ గురించి విత్తనముల విశ్లేషకునికి సమాచారము పంపవలెను, అటు పిమ్మట ఆ నమూనాను విశ్లేషణ కొరకు తీసుకొను విత్తనముల విశ్లేషకుడు దానిని రెండు భాగములుగా విభజించి ఒక భాగమునకు సీలు వేయవలెను లేక గట్టిగా బిగించి కట్టవలెను, మరియు నమూనాను తీసికొనిన మీదటగాని లేక అతని రిపోర్టును అందజేయునప్పుడు గాని దానిని విత్తనముల ఇన్స్పెక్టరుకు పంపబడునట్లు చేయవలెను. అతడు దానిని శాసనిక చర్యలు తీసుకొనిన సందర్భములో దాఖలు చేయుటకై ఉంచుకొనవలెను.

(4) 14వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (సి) క్రింద విత్తనముల ఇన్స్పెక్టరు ఏదేని చర్య తీసుకొన్నయెడల,-

(ఎ) అతడు వెనువెంటనే ఆ విత్తనము 7వ పరిచ్ఛేదము యొక్క ఏవేని నిబంధనలను ఉల్లంఘించుచున్నదా లేదా అను దానిని తెలుసుకొనవలెను. ఆ విత్తనము ఆ విధముగా ఉల్లంఘించుటలేదని తెలిసినచో, వెంటనే సదరు ఖండము క్రింద జారీచేసిన ఉత్తరువును రద్దుచేయవలెను, లేక సందర్భానుసారముగా, అభిగ్రహణ చేసిన విత్తనముల నిల్వను వాపసు చేయుటకు అవసరమైనట్టి చర్యను తీసుకొనవలెను;

(బి) అతడు విత్తనముల నిల్వను అభిగ్రహించినచో శీఘ్రమైనంత త్వరలో, మేజిస్ట్రేటుకు తెలియపరచి దాని యొక్క అభిరక్ష కొరకై అతని ఉత్తరువులను తీసుకొనవలెను;

(సి) ఏదేని అభియోగము తెచ్చుటకు భంగము కలిగించకుండా, ఆరోపిత అపరాధము ఆ విత్తనములను కలిగియున్న వ్యక్తే ఆ లోపమును తొలగించగలిగినట్టి దైనచో, అతడు ఆ లోపము తొలగించబడినదని తృప్తిచెందిన మీదట, వెంటనే సదరు ఖండము క్రింద చేసిన ఉత్తరువును రద్దుచేయవలెను.

(5) 14వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (డి) క్రింద విత్తనముల ఇన్స్పెక్టరు ఏదేని రికార్డును, రిజిస్టరును, దస్తావేజును లేక ఏదేని ఇతర ముఖ్యమైన వస్తువును అభిగ్రహించినయెడల, అతడు శీఘ్రమైనంత త్వరలో, మేజిస్ట్రేటుకు తెలియపరచి, వాటి అభిరక్ష కొరకై అతని ఉత్తరువులను తీసుకొనవలెను.

16. (1) విత్తనముల విశ్లేషకుడు, 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద నమూనా అందిన మీదట, వీలైనంత త్వరలో రాజ్య విత్తన ప్రయోగశాలలో ఆ నమూనాను విశ్లేషణచేసి, విహితపరచినట్టి ప్రరూపములో విశ్లేషణ యొక్క ఫలితమును గూర్చిన రిపోర్టు యొక్క నకలు నొకదానిని విత్తనముల ఇన్స్పెక్టరుకు, మరొక నకలును ఆ నమూనా ఎవరి వద్ద నుండి తీసుకొనబడినదో ఆ వ్యక్తికి అందజేయవలెను.

విత్తనముల విశ్లేషకుని యొక్క రిపోర్టు.

(2) ఈ చట్టము క్రింద ఏదేని అభియోగమును తెచ్చిన మీదట, నేరము మోపబడిన విక్రేతగాని ఫిర్యాదిగాని, విహితపరచిన ఫీజును చెల్లించిన మీదట, 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఎ) లేక ఖండము (సి)లో పేర్కొనిన ఏవేని నమూనాలను కేంద్ర విత్తన ప్రయోగశాల యొక్క రిపోర్టు కొరకు పంపుటకై న్యాయస్థానమునకు దరఖాస్తు చేసుకొనవచ్చును. అట్టి దరఖాస్తు అందిన మీదట, 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బి)లో నిబంధించబడినట్లు గుర్తు మరియు సీలు లేక కట్టు సరిగా ఉన్నవని న్యాయస్థానము మొట్టమొదట నిర్ధారించుకొనవలెను. తరువాత ఆ నమూనాను తన సొంత సీలుతో కేంద్ర విత్తన ప్రయోగశాలకు పంపవచ్చును. ఆ మీదట ఆ కేంద్ర విత్తన ప్రయోగశాల నమూనా అందిన ఒక మాసము లోపల విశ్లేషణ ఫలితమును నిర్దిష్టపరచుచూ విహితపరచిన ప్రరూపములో న్యాయస్థానమునకు రిపోర్టును పంపవలెను.

(3) కేంద్ర విత్తన ప్రయోగశాల ఉప-పరిచ్ఛేదము (2) క్రింద పంపిన రిపోర్టు, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద విత్తనముల విశ్లేషకుడు ఇచ్చిన రిపోర్టును రద్దు చేయును.

(4) కేంద్ర విత్తన ప్రయోగశాల ఉప-పరిచ్ఛేదము (2) క్రింద పంపిన రిపోర్టును 19వ పరిచ్ఛేదము క్రింద ఏవేని చర్యలలో దాఖలు చేసినయెడల, విశ్లేషణ కొరకు తీసుకొనిన ఏదేని నమూనాను లేక దాని భాగమును అట్టి చర్యలలో దాఖలు చేయనవసరము లేదు.

17. ఏ వ్యక్తియైనను, ఏదేని అధిసూచిత రకపు లేక రకములోని ఏదేని విత్తనమును, విక్రయి కొరకు, లేక నాటుట కొరకు ఎవరేని వ్యక్తి ద్వారా (తనతో సహా)-

అధిసూచిత రకముల లేక రకములలోని విత్తనముల ఎగుమతి మరియు దిగుమతులపై నిర్బంధన.

(ఎ) ఆ విత్తనము 6వ పరిచ్ఛేదము యొక్క ఖండము (ఎ) క్రింద నిర్దిష్టపరచినట్లుగా మొలకెత్తుట మరియు శుద్ధతల యొక్క కనిష్ట పరిమితులకు అనుగుణముగా ఉన్ననే తప్ప; మరియు

(బి) ఆ విత్తనము కలిగియున్న పాత్రపై విహితపరచిన రీతిలో, 6వ పరిచ్ఛేదము యొక్క ఖండము (బి) క్రింద నిర్దిష్టపరచినట్లుగా వాటి సరియైన వివరములతో గుర్తు లేక లేబిలు ఉన్ననే తప్ప-

ఎగుమతి గాని దిగుమతి గాని చేయరాదు లేక ఎగుమతి గాని దిగుమతి గాని చేయించరాదు;

విదేశముల యొక్క విత్తన ధ్రువీకరణ ఏజెన్సీల గుర్తింపు.

18. కేంద్ర ప్రభుత్వము, కమిటీ సిఫారసు చేసిన మీదట రాజపత్రములో అధిసూచన ద్వారాను, ఈ చట్టము యొక్క ప్రయోజనముల కొరకు ఏ విదేశములోనైనను స్థాపించబడిన ఏదేని విత్తన ధ్రువీకరణ ఏజెన్సీకి గుర్తింపు నీయవచ్చును.

శాస్తులు.

19. ఏ వ్యక్తియైనను—

(ఏ) ఈ చట్టము యొక్క ఏదేని నిబంధనను లేక దాని క్రింద చేసిన ఏదేని నియమమును ఉల్లంఘించుచో, లేక

(బి) ఈ చట్టము క్రింద నమూనాను తీసుకొనుట నుండి విత్తనముల ఇన్‌స్పెక్టరును నివారించుచో, లేక

(సి) ఈ చట్టము ద్వారా గాని, దీని క్రింద గాని విత్తనముల ఇన్‌స్పెక్టరుకు ఒసగబడిన ఏదేని ఇతర అధికారమును వినియోగించుట నుండి అతనిని నివారించుచో,

అతడు, దోషస్థాపన చేయబడిన మీదట—

(i) మొదటి అపరాధమునకు ఐదు వందల రూపాయల దాక ఉండగల జుర్మానాతోను; మరియు

(ii) ఈ పరిచ్ఛేదము క్రింద ఒక అపరాధమునకు ఇంతకు ముందే అట్టి వ్యక్తి దోషస్థాపితుడైన సందర్భములో ఆరు మాసముల దాక ఉండగల కాలావధికి కారావాసముతోను లేక వెయ్యి రూపాయల దాక ఉండగల జుర్మానాతోను లేక రెండింటితోను—

శిక్షింపదగియుండును.

అస్తి సమపహరణము.

20. ఈ చట్టము యొక్క లేక దీని క్రింద చేసిన నియమముల యొక్క ఏవేని నిబంధనలను ఉల్లంఘించినందుకై ఏ వ్యక్తియైనను ఈ చట్టము క్రింద దోషస్థాపితుడైనప్పుడు ఏ విత్తనముల విషయమున ఉల్లంఘన జరిగినదో ఆ విత్తనములు సమపహరణము చేయబడి ప్రభుత్వమునకు చెందునట్లు చేయవచ్చును.

కంపెనీలచే అపరాధములు.

21. (1) ఈ చట్టము క్రింద అపరాధమును చేయు వ్యక్తి కంపెనీ యైనచో, అపరాధము జరిగినప్పుడు ఆ కంపెనీ యొక్క వ్యాపార నిర్వహణ భారమును వహించి దానికై కంపెనీకి ఉత్తరదాయియైయుండిన ప్రతి వ్యక్తియు మరియు ఆ కంపెనీయు ఆ అపరాధమును చేసినట్లు భావించవలెను మరియు తదనుసారముగా చర్యలు జరుపబడి శిక్షింపబడుటకు లోనుకావలెను:

అయితే, అట్టి ఎవరేని వ్యక్తి తనకు తెలియకుండ అపరాధము జరిగినదని గాని, అట్టి అపరాధ నివారణకై తగు జాగ్రత్త అంతయు తీసికొనినట్లు గాని రుజువు చేసినచో, ఈ ఉప-పరిచ్ఛేదములో నున్నదేదియు అతనిని ఈ చట్టము క్రింద ఏ శిక్షకును పాత్రునిచేయదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమియున్నప్పటికిన్నీ, ఈ చట్టము క్రింద అపరాధము ఒక కంపెనీ చేసియుండి ఆ అపరాధము ఆ కంపెనీ యొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి సమ్మతితో లేక మౌనానుకూలతతో జరిగినదని లేక అతనికి ఆపాదింపదగిన నిర్లక్ష్యము వలన జరిగినదని రుజువైనయెడల, ఆ డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి కూడ ఆ అపరాధము చేసినట్లు భావింపవలెను మరియు తదనుసారముగా చర్యలు జరుపబడి శిక్షింపబడుటకు పాత్రుడగును.

<u>విశదీకరణము</u>:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము,-

(ఎ) "కంపెనీ" అనగా ఏదేని నిగమ నికాయము అని అర్థము. ఈ పదపరిధిలో, ఫర్మ లేక వ్యక్తుల ఇతర అసోసియేషను చేరియుండును; మరియు

(బి) ఫర్మకు సంబంధించి "డైరెక్టరు" అనగా ఫర్మలోని భాగస్వామి అని అర్థము.

22. ఈ చట్టము క్రింద సద్భావముతో దేనినైనను చేసినందుకు లేక చేయుటకు ఉద్దేశించినందుకు ప్రభుత్వముపైగాని లేక ఎవరేని ప్రభుత్వ అధికారిపైగాని దావా, అభియోగము లేక ఇతర శాసనిక చర్య ఏదియు ఉండదు. సద్భావముతో తీసికొనిన చర్యకు రక్షణ.

23. కేంద్ర ప్రభుత్వము ఈ చట్టము యొక్క లేక దాని క్రింద చేసిన ఏదేని నియమము యొక్క ఏదేని నిబంధనలను రాజ్యములో అమలుపరచుటను గూర్చి కేంద్ర ప్రభుత్వము, తాను అవసరమని అభిప్రాయపడునట్టి ఆదేశములను ఏ రాజ్య ప్రభుత్వమునకైనను ఈయవచ్చును. ఆదేశములను ఇచ్చుటకు అధికారము.

24. ఈ చట్టములో నున్నదేదియు, ఒక వ్యక్తి తన సొంత ఆవరణలో పెంచి మరొక వ్యక్తికి నేరుగా విత్తుటకొరకు లేక నాటుట కొరకు ఉపయోగించుటకై ఆ వ్యక్తి అమ్మిన లేక అందచేసిన ఏదేని అధిసూచిత రకపు లేక రకములోని ఏదేని విత్తనమునకు వర్తించదు. మినహాయింపు.

25. (1) ఈ చట్టము యొక్క ప్రయోజనములను నెరవేర్చుటకు కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును. నియమములను చేయుటకు అధికారము.

(2) ప్రత్యేకించియు, పైన చెప్పిన అధికార వ్యాపకతకు భంగము లేకుండను అట్టి నియమములలో ఈ క్రింది విషయముల కొరకు నిబంధనలు చేయవచ్చును,-

(ఎ) కమిటీ యొక్క కృత్యములు, మరియు కమిటీ సభ్యులకు మరియు 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (5) క్రింద నియమించబడిన ఏదేని ఉప-కమిటీ సభ్యులకు చెల్లించవలసిన ప్రయాణపు మరియు దినసరి బత్తెములు;

(బి) కేంద్ర విత్తన ప్రయోగశాల యొక్క కృత్యములు;

(సి) ధ్రువీకరణ ఏజెన్సీ యొక్క కృత్యములు;

(డి) 7వ పరిచ్ఛేదము యొక్క ఖండము (సి) క్రింద మరియు 17వ పరిచ్ఛేదము యొక్క ఖండము (బి) క్రింద ఏదేని అధిసూచిత రకపు లేక రకములోని విత్తనముల పాత్రకు గుర్తుపెట్టు లేక లేబిలువేయు రీతి;

(ఇ) 7వ పరిచ్ఛేదములో పేర్కొన్న వర్తకమును సాగించుచున్న వ్యక్తి పాటించవలసిన ఆవశ్యకతలు;

(ఎఫ్) 9వ పరిచ్ఛేదము క్రింద ధ్రువపత్రమును మంజూరు చేయుట కొరకు దరఖాస్తు యొక్క ప్రరూపము; అందులో ఉండవలసిన వివరములు; దానికి జతచేయవలసిన ఫీజు, ధ్రువపత్రము యొక్క ప్రరూపము మరియు ఏ షరతులకు లోబడి ధ్రువపత్రము మంజూరు చేయబడవలెనో ఆ షరతులు;

(ఎఫ్ఎఫ్) విత్తనములు ఏ ప్రమాణముల కనుగుణముగా నుండవలెనో ఆ ప్రమాణములు;

(జి) 11వ పరిచ్ఛేదము క్రింద అప్పీలు చేయవలసిన ప్రరూపము మరియు రీతి, మరియు అప్పీలుకు చెల్లించవలసిన ఫీజు, మరియు ఆ అప్పీలును పరిష్కరించుటలో అప్పీలు ప్రాధికారి అనుసరించవలసిన ప్రక్రియ;

(హెచ్) విత్తనముల విశ్లేషకుల మరియు విత్తనముల ఇన్‌స్పెక్టర్ల అర్హతలు మరియు కర్తవ్యములు;

(ఐ) విత్తనముల ఇన్‌స్పెక్టరు నమూనాలను తీసుకొనవలసిన రీతి, అట్టి నమూనాలను విత్తనముల విశ్లేషకునికి లేక కేంద్ర విత్తన ప్రయోగశాలకు పంపు ప్రక్రియ మరియు అట్టి నమూనాలను విశ్లేషించు రీతి;

(జె) 16వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) లేక ఉప-పరిచ్ఛేదము (2) క్రింద విశ్లేషణ ఫలితమును గూర్చిన రిపోర్టు ప్రరూపము, సదరు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద అట్టి రిపోర్టుకు సంబంధించి చెల్లించదగు ఫీజు;

(కె) 7వ పరిచ్ఛేదములో పేర్కొనిన వర్తకమును కొనసాగించుచున్న వ్యక్తి నిర్వహించవలసిన రికార్డులు మరియు అట్టి రికార్డులలో ఉండవలసిన వివరములు; మరియు

(ఎల్) విహితపరచవలసిన లేక విహితపరచదగు ఏదేని ఇతర విషయము.

(3) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును అది చేయబడిన పిమ్మట వీలైనంత త్వరితముగా పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతి సదనము సమక్షమున ఉంచవలెను. అట్టి కాలావధి ఒకే అధివేశనములోగాని, రెండు లేక అంతకెక్కువ వెనువెంటనే వచ్చు అధివేశనములలోగాని చేరియుండవచ్చును; మరియు పైన చెప్పబడిన అధివేశనమునకు లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో, లేక ఆ నియమము చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినచో అటు పిమ్మట ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును లేక సందర్భానుసారముగ ప్రభావరహితమై యుండును. అయినప్పటికిని, ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని అంతకుపూర్వము ఆ నియమము క్రింద చేయబడిన దేనియొక్క శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.